జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | ఆదివారం 17 మే 2026 | సంపుటి : 16 | సంచిక : 292 | పేజీలు : 8 | వెల : 1/-

RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989894528

## చేవెళ్ల ప్రజలకు ఎల్లప్పుడూ

# రుణపడి ఉంటా



- ఎమ్మెల్యే కాలే యాదయ్య
- కేజీఆర్ గార్డెన్‌లో అట్టహాసంగా జన్మదిన వేడుకలు
- రక్తదానం, హెల్త్ క్యాంపులతో సేవా సందేశం
- పదిలో ప్రతిభ చాటిన విద్యార్థులకు సన్మానం, నగదు అందజేత
- చేవెళ్ల వ్యాప్తంగా భారీ కటౌట్లతో అభిమానుల సందడి

## మెగా మెడికల్ క్యాంపుకు

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి ఆహ్వానం



**శేరిలింగంపల్లి, మే 16 (ప్రజాజ్యోతి):**
ఈ నెల 23వ తేదీన మియాపూర్ బీకే ఎంక్లేవ్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించనున్న మెగా మెడికల్ క్యాంపు కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్,ఇన్ఫర్మేషన్,పబ్లిక్ రిలేషన్స్ శాఖల మంత్రి, ప్రజాసేవా పంథాలో అగ్రగామి నాయకుడు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు,చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు.సమాజంలోని ప్రతి వర్గ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో నిర్వహిస్తున్న ఈ మెగా మెడికల్ క్యాంపులో వివిధ విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు పాల్గొని ఉచిత వైద్య పరీక్షలు,ఆరోగ్య సూచనలు,ఉచిత వైద్యం,అవసరమైన మందులను అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎంతో అవసరమని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాంబశివరావు,శరత్ , రాధాకృష్ణ,ప్రవీణ్,వంశీ,శివ,ఇతర సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి తమ పూర్తి సహకారాన్ని అందించారు

# ఫార్మా రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది

- ఎమ్మెల్సీ కోదండరాం, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి
- ఫార్మా రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి
- కోదండరాంను, కోదండ రెడ్డిని కలిసిన ఫార్మా రైతులు
- రైతులందరికీ రైతు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి
- సమస్య పరిష్కరించకుంటే ప్రభుత్వంపై ఉద్యమిస్తాం
- ఏళ్ళ తరబడిగా రైతులకు ఉద్యమాలు కొత్తేమీ కాదు



## అన్నిదానాల్లోకెల్ల అన్నదానం మహా గొప్పది

హోప్ ఫౌండేషన్ అధ్యక్షులు కొండ విజయ్ కుమార్



**శేరిలింగంపల్లి,మే 16 (ప్రజాజ్యోతి):**
ఆకలిగొన్న వారి ఉచితంగా అన్న వితరణ చేయడం మానవీయతకు నిదర్శనం అని హోప్ ఫౌండేషన్ అధ్యక్షుడు కొండ విజయ్ కుమార్ అన్నారు. భారీ స్థాయిలో అన్నవితరణ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా కొండ విజయ్ కుమార్ హజరై ప్రజలకు అన్నదానం చేశారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ...గడిచిన ఏడాదికాలంగా ఉచితంగా పోషక విలువలతో కూడిన భోజనం ఉచితంగా అందజేయడం జరుగుతుందని అన్నారు.చందానగర్ లోని గంగారం హోప్ ఫౌండేషన్ కార్యాలయం వద్ద ఉచిత భోజన అందించడం ద్వారా వేలాది మంది ఆకలిని తీర్చగలగడం గొప్ప పరిణామం అని అన్నారు.ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యురాలు అన్నే అపర్ణ,అన్నె సందీప్,హోప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగ నోటిఫికేషన్లు వెంటనే విడుదల చేయాలి

## శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:**
ఎల్‌బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. "ఆస్పరెంట్ అడ్డా–టీ పాయింట్" వద్ద నిరుద్యోగులతో సమావేశమైన ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఉద్యోగ హామీలు ఇప్పటికీ అమలు కాలేదని విమర్శించారు. రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని, జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ప్రకటించినప్పటికీ చర్యలు కనిపించడం లేదన్నారు. గ్రూప్–1 నియామకాలపై గా౹× విచారణ జరపాలని, జీవో 29 మరియు జీవో 46లను రద్దు చేయాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే భారస పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బారసా నాయకులు బిచ్చినపల్లి వెంకటేశ్వరరావు మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్ నిరుద్యోగ జేఏసీ నాయకులు ఇంద్ర నాయక్ శంకర్ శంభూ నాయక్ భూక్యాకుమార్ నవీన్ పట్నా నాయక్ సింధూ రెడ్డి ఆకాష్ అంజలి శ్రీదేవి అశోక్ నందు శ్రీ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు



# తాండూర్ ఎంసిహెచ్ ఆసుపత్రిని తనిఖీ చేసిన అదరపు కలెక్టర్

-వైద్య సేవలపై నిర్లక్ష్యం చేస్తే వేటు తప్పదు
-ఆసుపత్రిపై భాగంలోని ఫ్లోరింగ్ ఇంత నాశకమా!
-అసహనం వ్యక్తం చేసిన అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్





**తాండూరు మే 16 ప్రజా జ్యోతి:-** వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణ శివారులోని మాత,శిశు సంరక్షణ ఆసుపత్రిని జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఉమా శంకర్ ప్రసాద్ తాండూర్ మాతా శిశు ఆసుపత్రి (ఎంసీహెచ్)ను సందర్శించి ఇటీవల జరిగిన ఘటనపై స్థానిక వైద్యులతో ఆరా తీశారు. అలాగే ఆసుపత్రి పరిసరాలతో పాటు భవనం పై భాగంలో నాసిరకంగా నిర్మించిన ఫ్లోరింగ్ తో లీకేజ్ లు ఏర్పడి పెక్కులూడిపోతున్న స్థితిని చూసి అసహనం వ్యక్తం చేశారు. ఆసుపత్రిలోని రోగులు ఉపయోగించే మరుగుదొడ్లు పారిశుధ్య వ్యవస్థను పరిశీలించారు. రోగులకు వైద్య సేవలు అందించడంతోపాటు నియమాలు మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని సంబంధిత వైద్య అధికారులను హెచ్చరించారు. అదేవిదంగా ఆసుపత్రిలో రోగులకు, మహిళలకు అందుతున్న వైద్య సేవలపై అరా తీశారు. అంతేకాకుండా ఆసుపత్రిలో పారిశుధ్యపు వ్యవస్థను మెరుగు పర్చడంతో పాటు సిబ్బంది హాజరు రిజిస్టర్ లు,మందుల నిల్వలు, రోగులకు అందుతున్న సౌకర్యాలను ఆయన పరిశీలించారు.ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. రోగులతో చనువుగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసు కోవాలన్నారు. ఆసుపత్రిలో పరిశు భ్రతను కచ్చితంగా పాటించాలని, అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.అలాగే ఆసుపత్రికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా డాక్టర్ లు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైద్యులు,ఇతర సిబ్బంది సమయపాలనతో విధులు నిర్వహించాలని సూచించారు.

ఈ తనిఖీలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శరత్ ,ఆర్ ఎం ఓ అనిల్, సునీత,మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ జావీద్,వైద్యులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కాశింపూర్ వద్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన తాశీల్దార్ సాహిదా బేగం





**బషీరాబాద్ మే 16 ప్రజా జ్యోతి :**బషీరాబాద్ మండలంలోని కాశీంపూర్ ఐకెపి వద్ల కొనుగోలు కేంద్రాన్ని శనివారం తహసిల్దార్ సాహిదా బేగం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలని అధికారులను సూచించారు రైతులకు అవసరమైన గోని సంచులను తూకమైన వెంటనే ధాన్యాన్ని రవాణా సౌకర్యాలు అయ్యేటట్లు చూడాలని సూచించారు. తూకాలలో ఎలాంటి మోసాలు జరగకుండా చూడాలని రైతులు దలార్లను నమ్మి మోసపోవద్దని సూచించారు. తూకం పూర్తయిన వెంటనే లారీలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని అక్కడున్న ఐకేపీ సిబ్బందికి ఆదేశించారు. ధాన్యం తూకం అయిన వెంటనే రైతుల ఖాతాలో డబ్బులు వచ్చేటట్లు చూడాలని అక్కడున్న అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకెపి గ్రామ సంఘం అధ్యక్షురాలు మంగమ్మ, కార్యదర్శి అరుణమ్మ, పద్మ, సునీతమ్మ, వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీని కుటుంబ సమేతంగా కలిసిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**పరిగి, మే 16 (ప్రజాజ్యోతి):** పరిగి ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి కుటుంబ సమేతంగా ఢిల్లీలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల వివాహం జరిగిన ఎమ్మెల్యే కుమార్తె మేఘన, అల్లుడు సంతోష్ రెడ్డి దంపతులను రాహుల్ గాంధీ ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఇటీవల కేరళ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయానికి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాల అమలు గురించి కూడా ఆయన రాహుల్ గాంధీకి వివరించినట్లు సమాచారం.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**బంట్వారం,మే16 (ప్రజాజ్యోతి):** బంట్వారం మండల కేంద్రంలో సుధాకర్ గౌడ్ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ధోరెటి సుధాకర్ వివాహం కుటుంబ సభ్యుల సమక్షంలో ఘనంగా జరిగింది, ఈ వివాహానికి ముఖ్యఅతిథిగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు, వారి దాంపత్య జీవితం సుఖశాంతులతో నిండాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, మరియు బంధుమిత్రులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటేశం, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్‌లో ఓటర్ల మ్యాపింగ్ 74శాతం పూర్తి

- వేగంగా సవరణ పనులు పూర్తి చేస్తాం
- అదనపు కలెక్టర్ వెంకటా చారి



**వికారాబాద్ ప్రతినిధి, మే16( ప్రజా జ్యోతి):** జిల్లాలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా చేపట్టిన మ్యాపింగ్ ప్రక్రియ 74 శాతం పూర్తయిందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) కె. వెంకటా చారి తెలిపారు. శనివారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, సహాయ ఎన్నికల అధికారులతో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ షెడ్యూల్, మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, రాష్ట్రంలో జూన్ 15 నుండి ప్రారంభమయ్యే ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని షెడ్యూల్ ప్రకారం కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా వెంకటా చారి మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయడంపై దృష్టి సారించామని చెప్పారు. అలాగే ఖాళీగా ఉన్న బూత్ స్థాయి అధికారుల నియామకానికి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి బూత్ స్థాయి ఏజెంట్ల నియామకాన్ని కూడా వేగవంతం చేస్తామని ఆయన తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవోలు వాసు చంద్ర, అనిత, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నెమత్ హాలీ, తహసిల్దార్లు లక్ష్మీనారాయణ, వెంకటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## లోధా బెలెజ్జ అపార్ట్మెంట్లో భారీ అగ్నిప్రమాదం

భయభ్రాంతులకు గురైన స్థానిక ప్రజలు



**కూకట్పల్లి, మే 16 (ప్రజా జ్యోతి):** కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీ నాలుగో ఫేస్ లోని లోదా బెలజ్జా అపార్ట్మెంట్ సముదాయం లోని ఓ ఫ్లాట్లో శనివారం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం కమ్యూనిటీ పరిధిలోని 2 బి టవర్ లో ఉన్న ఫ్లాట్ నెంబర్ 29,30 లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో అగ్నిప్రమాదం సంభవించింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఈ ప్రమాదం సంభవించినట్టు అగ్నిమాపక శాఖ అధికారులు నిర్ధారించారు. ప్రమాదం జరిగిన సమయంలో ఇంట్లో ఎవరు లేకపోవడంతో ప్రాణం నష్టం తప్పింది. అపార్ట్మెంట్లోని ఫర్నిచర్, గృహోపకరణాలన్నీ దగ్ధమయ్యాయని ఫైర్ సిబ్బంది తెలిపారు. బహుళ అంతస్తుల నిర్మాణం కావడంతో సమీప ఫ్లాట్ యజమానులు కింది పై అంతస్తుల నివాసితులు భయాందోళనలకు గురయ్యారు. ఇంటి యజమానులు లేకపోవడంతో నష్టాన్ని అంచనా వేయలేకపోయారు.

## సమయోచితంగా స్పందించి మహిళ ప్రాణాలను కాపాడిన బ్లూ కోల్ట్స్ సిబ్బందిని అభినందించిన మోమిన్‌పేట్ సీఐ జి. వెంకట్

*కుటుంబ కలహాలతో మనస్తాపానికి గురై ఆత్మహత్యకు యత్నించిన ఒక మహిళను సమయస్ఫూర్తితో కాపాడి, ప్రాణదానం చేసిన మోమిన్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్లూ కోల్ట్స్ సిబ్బందిని మోమిన్‌పేట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ) జి. వెంకట్ గారు ప్రత్యేకంగా అభినందించారు.*





**మోమిన్‌పేట్. మే 16 (ప్రజా జ్యోతి):** పరిధిలోని ఎన్కతల గ్రామానికి చెందిన పమగల్ల ప్రియలత (24) అనే మహిళ, కొన్ని అపార్థాల కారణంగా తన భర్త సందీప్ రెడ్డితో గొడవపడింది. తీవ్ర మనస్తాపానికి గురైన ఆమె రాత్రి 8:15 గంటల సమయంలో తన తల్లితో కలిసి ఇంట్లో నుండి స్కూటీపై మోమిన్‌పేట్ వైపు వేగంగా బయలుదేరింది. కొంత దూరం వెళ్లిన తర్వాత రోడ్డు పక్కన స్కూటీని నిలిపివేసి, ఆత్మహత్య చేసుకోవాలనే ఉద్దేశంతో వేగంగా పొలాల్లోకి పరుగెత్తింది.

అదే సమయంలో ఆ మార్గంలో రాత్రి సమయ గస్తీ (పెట్రోలింగ్) నిర్వహిస్తున్న మోమిన్‌పేట్ బ్లూ కోల్ట్స్ సిబ్బంది పిసి 6786 వి. రవికుమార్, పిసి 11515 కె. శ్రీశైలం ఆ మహిళ ప్రవర్తనను, ఆమె పొలాల్లోకి పరుగెత్తడాన్ని గమనించారు. ప్రమాదాన్ని శంకించిన బ్లూ కోల్ట్స్ పోలీసులు వెంటనే ఆమెను అనుసరిస్తూ పొలాల్లోకి వెళ్లారు. అప్పటికే ఆ మహిళ సమీపంలోని ఒక వేప చెట్టుకు తన చున్నీతో ఉరి వేసుకునేందుకు ప్రయత్నించింది. ఏమాత్రం ఆలస్యం చేయకుండా బ్లూ కోల్ట్స్ సిబ్బంది ఆమె తల్లితో కలిసి అత్యంత వేగంగా స్పందించి, ఉరితాడును తొలగించి ఆమె ప్రాణాలను కాపాడారు.

ఆ తర్వాత సదరు మహిళను సురక్షిత ప్రాంతానికి చేర్చి, జీవితం పట్ల ధైర్యం కల్పించేలా పోలీసు సిబ్బంది ఆమెకు సరైన రీతిలో కౌన్సిలింగ్ నిర్వహించారు. తాత్కాలిక ఆవేశంలో ప్రాణాలు తీసుకోవడం సమస్యకు పరిష్కారం కాదని, కుటుంబ సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని నచ్చజెప్పారు. అనంతరం ఆమెను సురక్షితంగా కుటుంబ సభ్యులతో కలిసి ఇంటికి పంపించివేశారు.

చీకటి సమయంలోనూ అప్రమత్తంగా వ్యవహరించి, క్షణాల వ్యవధిలో స్పందించి ఒక అమాయక ప్రాణాన్ని కాపాడిన బ్లూ కోల్ట్స్ కానిస్టేబుళ్లు వి. రవికుమార్, కె. శ్రీశైలంల సమయస్ఫూర్తిని, కర్తవ్య దీక్షను సీఐ జి. వెంకట్ గారు ఈ సందర్భంగా అభినందించినారు.

## వికారాబాద్ డైట్‌లో కళలు,సాంస్కృతిక సందడి

- విద్యార్థుల ప్రతిభకు మెచ్చిన అడిషనల్ కలెక్టర్








**వికారాబాద్ ప్రతినిధి, మే16(ప్రజా జ్యోతి):** ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాలలో భాగంగా 6వ రోజు వికారాబాద్ డైట్ కళాశాల సమావేశ మందిరంలో నిర్వహించిన "కళలు, హస్తకళలు అండ్ సాంస్కృతిక దినోత్సవం" కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులు తయారు చేసిన హస్తకళా ప్రదర్శనను రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ప్రదర్శనలో విద్యార్థులు రూపొందించిన వివిధ హస్తకళా వస్తువులను ఆయన ఆసక్తిగా పరిశీలిస్తూ, వాటి తయారీ విధానం గురించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలోనూ ఒక ప్రత్యేక ప్రతిభ దాగి ఉంటుందని, అలాంటి ప్రతిభను వెలికితీయడంలో ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. అనంతరం వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు వికారాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారిణి రేణుకాదేవి ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్, వికారాబాద్ మండల విద్యాధికారి ఎన్. బాబుసింగ్, పి ఆర్ టి యు టి ఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ,కడియాల చంద్రశేఖర్, వి. యాదయ్య , డీఈఓ కార్యాలయ సిబ్బంది, వికారాబాద్ బాల భవన్ ఉపాధ్యాయులు అనురాధ, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడమే కాకుండా కళల పట్ల ఆసక్తిని మరింతగా పెంచిందని నిర్వాహకులు తెలిపారు.

## ఉద్యోగుల ఆరోగ్యం కోసం హైదరాబాద్ సెయిలింగ్ అనెక్స్ వెల్‌నెస్ కార్యక్రమం



**హైదరాబాద్, మే 16 (ప్రజా జ్యోతి) :** టెంపెస్ట్ అడ్వర్టైజింగ్ సంస్థ తన ఉద్యోగుల ఆరోగ్యం, ఫిట్‌నెస్ కోసం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 21 రోజుల హెల్త్ ఛాలెంజ్ 'క్యాటథాన్' ముగింపు వేడుకలు నగరంలో సెయిలింగ్ అనెక్స్‌లో ఘనంగా నిర్వహించినట్లు టెంపెస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ తురాబ్ లక్డావాలా శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవ స్ఫూర్తితో ప్రారంభమైన ఈ 'క్యాటథాన్' పోటీలలో టెంపెస్ట్ సంస్థకు చెందిన హైదరాబాద్, ముంబై, బెంగళూరు, పుణే శాఖల ఉద్యోగులు పాల్గొన్నట్లు తెలిపారు. ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ ఐఏఎస్, గౌరవ అతిథిగా యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ ఆఫ్ తెలంగాణ వైస్ ఛాన్సలర్ డా.కిషోర్ గోపినాథన్(పీహెచ్‌డీ) మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఆఫీస్ సంస్కృతిలో భాగంగానే ఆరోగ్యం, ఫిట్‌నెస్‌కు కూడా ప్రాధాన్యత ఇవ్వడం ఎంతో ముఖ్యమని చెప్పారు. ఈ ఛాలెంజ్‌లో మూడు వారాల పాటు అత్యధిక అడుగులు నడవాలనే లక్ష్యంతో ఒకరితో ఒకరు పోటీ పడి మొదటి మూడు స్థానాల్లో నిలిచిన రేఖా ఓస్వాల్, ప్రసాద్ బి పవార్, అనంత కుండోజ్వార్ తదితరులకు అవార్డులు అందజేశారు.

## అమావాస్య సందర్భంగా ఆలయాల్లో ఘన పూజలు..

. అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జంపన ప్రతాప్.





**బోయినపల్లి, మే 16.(ప్రజా జ్యోతి):** అమావాస్య సందర్భంగా న్యూ బోయినపల్లి బాపూజీనగర్‌లోని శ్రీ దేవి నల్లపోచమ్మ ఆలయం, జయనగర్ చౌరస్తా శివపార్వతి అపార్ట్‌మెంట్ సమీపంలోని శ్రీ దేవి నల్లపోచమ్మ ఆలయం, చిన్నతోకట్ట కట్టమైసమ్మ ఆలయాలలో శనివారం ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాలకు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆలయాల్లో కొలువై ఉన్న అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని జంపన ప్రతాప్ ప్రారంభించారు. భక్తులకు, స్థానిక ప్రజలకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.అనంతరం జంపన ప్రతాప్ మాట్లాడుతూ అమావాస్య రోజున అన్నదానం నిర్వహించడం ఎంతో విశిష్టత కలిగినదని తెలిపారు. పేదలకు ఒక పూట కడుపునిండా భోజనం అందించడం కంటే గొప్ప దానం మరొకటి లేదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హ్యూమన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రకాష్ బాంటియా, ఆలయ కమిటీ సభ్యులు ప్రేమ్ ముదిరాజ్, అజిత్ కళ్యాణ్, పుట్టి నర్సింహా, శ్రీకాంత్, రామరావు, కృష్ణ, స్థానిక నాయకులు శ్రీనివాస్ పాల్గొన్నారు. కట్టమైసమ్మ ఆలయ కమిటీ సభ్యులు క్రాంతి విట్టల్‌రావు, సాయి, విజయలక్ష్మి, జయనగర్ నల్లపోచమ్మ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు హాజరయ్యారు.

# కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

- సీసీఐ కాంట్రాక్టు కార్మికుల ఉద్యోగ భద్రత కల్పించాలి
- సిఐటియు, కార్మిక సంఘాల డిమాండ్



**తాండూరు మే 16 ప్రజా జ్యోతి :-** ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ను స్ఫూర్తిగా తీసుకొని కేంద్రంలోని బిజెపి సర్కార్ కార్మికులకు ఇబ్బందికరంగా మార్చిన నాలుగు లేబర్ కోట్లను వెంటనే రద్దు చేయాలని సిఐటియు కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం రోజు సీసీఐ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్, సిఐటియు సంయుక్తంగా తాండూరు మండలం కరణ్ కోట్ గ్రామ శివారులోని సీసీఐ సిమెంట్ కంపెనీ వద్ద ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే జెండాను ఆవిష్కరించారు. అనంతరం సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్, వికారాబాద్ జిల్లా కార్యదర్శి కే శ్రీనివాస్,జిల్లా సహాయ కార్యదర్శి టి శరణప్ప మాట్లాడుతూ ...ప్రపంచ కార్మిక చరిత్రలో మే1 ఒక సాధారణ రోజు కాదు అది కార్మికుల చెమట, త్యాగం, పోరాటం, ఐక్యతకు ప్రతీక అనే జ్ఞాపకాన్ని గుర్తుచేసే దినం అని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉంది అన్నారు. అప్పట్లో ఎనిమిది గంటల పని దినాలు మాత్రమే పని చేస్తాం అనే పోరాటానికి నాంది పలికిన చికాగో వీధుల్లో ఎంతో మంది కార్మికులు వారి విలువైన ప్రాణాలు అర్పించిన కార్మికుల స్ఫూర్తిని గుర్తు చేసే రోజు మే డే అని గుర్తు చేశారు. కార్మికులకు హక్కులు ఎవరూ దానం చేయలేదని, పోరాడితేనే సాధించుకోవ చ్చని నేర్పిన చరిత్రత్మకమైన ఆ రోజును గుర్తు చేయడమే మేడే అన్నారు.కార్మిక వర్గ భవిష్యత్తు కోసం కొత్త సంకల్పంతో తీసుకునే పోరాట దినం అన్నారు.కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్ర ప్రభుత్వం నేడు దేశంలో అమల్లోకి తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ కార్మికుల హక్కులపై తీవ్రమైన దాడికి గురిచేస్తున్నాయని విమర్శించారు. ఎన్నో దశాబ్దాల పోరాటాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను ఒకే గొడుగుకిందకి తెచ్చినట్టు చెప్పినా కేంద్ర సర్కార్ అసలు ఉద్దేశం యాజమాన్య హక్కులకు మరింత స్వేచ్ఛ ఇవ్వడం కోసమేనని విమర్శించారు. పని గంటలు పెరగడం, కనీస వేతనాల పెంపు లేకుండా చేయడం, యూనియన్ హక్కులు బలహీనపర చడం, సమ్మె హక్కుపై పరిమితులు విధించడం, కాంట్రాక్టు ఉద్యో గాలను విస్తరించడం, లాంటి తది తర అంశాలు ఈ లేబర్ కోడ్స్‌లో దాగి ఉన్నాయన్నారు. రాబోయే తరాల కోసం కూడా అవసరమైన పోరాటం. కార్మిక హక్కులు బలహీనమైతే ప్రజాస్వామ్యం కూడా బలహీన మవుతుంది అనేది గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి మల్కయ్య .సిఐటియు జిల్లా కోశాధికారి బుస్స చంద్రయ్య నాయకులు సీసీఐ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు అనంతయ్య, నారాయణ, శ్రీనివాస్, అశోక్ తదితరులు పాల్గొన్నారు

# పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి





- కార్పొరేట్ దోపిడీకి పాల్పడుతున్న మోడీ ప్రభుత్వం ప్రజలకు క్షమాపణ చెప్పాలి.

**పరిగి, మే 16 (ప్రజాజ్యోతి):** దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను నిరంతరం పెంచుతూ సామాన్య ప్రజలపై భారాలు మోపుతున్న కేంద్రంలోని బీజేపీ మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా శనివారం పరిగి పట్టణంలోని కొలిమి దగ్గర సిపిఎం పరిగి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య, నాయకులు బుస్సా చంద్రయ్య, ఇ. గోపాల్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజల అవసరాలను పూర్తిగా విస్మరించి కార్పొరేట్ కంపెనీల లాభాల కోసం పనిచేస్తోందని తీవ్రంగా విమర్శించారు. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినప్పటికీ దేశంలో మాత్రం పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించకుండా ప్రజలను దోచుకుంటున్నారని మండిపడ్డారు. మోడీ ప్రభుత్వం ప్రజల కష్టాలను పట్టించుకోకుండా పన్నుల పేరుతో వేల కోట్ల రూపాయలు వసూలు చేస్తూ సామాన్య ప్రజల జీవనాన్ని దెబ్బతీస్తోందన్నారు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు అమాంతం పెరిగి పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. వంట గ్యాస్ ధరలు పెరగడంతో మహిళలపై అదనపు భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ సంపదను కొద్దిమంది కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తూ ప్రజల హక్కులను కాలరాస్తున్న బీజేపీ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. సిపిఎం పార్టీ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతుందని, పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించే వరకు ఉద్యమాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

**డిమాండ్లు:**

పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి
వంట గ్యాస్ సిలిండర్ ధరను సామాన్య ప్రజలకు అందుబాటులోకి తేవాలి. ఇంధనాలపై కేంద్ర ప్రభుత్వం విధిస్తున్న అధిక ఎక్సైజ్ పన్నులను రద్దు చేయాలి
నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను అరికట్టాలి
ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎండీ. హబీబ్, ఆషీద్, రాజేందర్ర్డ, య్య, రాములు లక్ష్మణ్, బీమేష్, రవి, బిక్య తదితరులు పాల్గొన్నారు.

# అమావాస్య అన్నదానం మహాభాగ్యం





- మార్వాడి సంఘం యువ నాయకుడు అరవింద్ మీర్జా
- శని అమావాస్య,శనేశ్వర జయంతి సందర్భంగా శనేశ్వర ఆలయంలో అన్నదానం ఏర్పాటుచేసిన అరవింద్

**కొత్తూర్ మే 16 (ప్రజా జ్యోతి):** అమావాస్య రోజున అన్నదానం మహాభాగ్యమని మార్వాడి సంఘం యువ నాయకుడు అరవింద్ మీర్జా అన్నారు.శనివారం శంషాబాద్ మండలంలోని మదనపల్లి శ్రీ శనీశ్వర ఆలయంలో శని అమావాస్య, శనీశ్వర జయంతి సందర్భంగా మార్వాడి సంఘం యువ నాయకుడు అరవింద్ మీర్జా, మార్వాడి సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దేవాలయ సభ్యులు మాట్లాడుతూ..అన్న సంతర్పణ చేయడానికి ముందుకు వచ్చిన ప్రముఖులకు వారి కుటుంబ సభ్యులకు దేవుడి ఆశీస్సులు ఉండాలని,చేస్తున్న ప్రతి పనిలో విజయం చేకూరాలని ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్ళు వర్ధిల్లాలని వారు ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో మార్వాడి సంఘం నాయకులు సజ్జన్ లాల్,నిర్మల్,దేదిచ్,పవన్ శర్మ, భీమ్ కుమార్,అమిత్ శర్మ,భగవాన్,తదితరులు పాల్గొన్నారు.

## కేఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలో అడ్మిషన్ల కౌన్సెలింగ్ ప్రారంభం




**హైదరాబాద్, మే 16 (ప్రజా జ్యోతి) :** దేశంలోని ప్రముఖ మల్టీడిసిప్లినరీ విద్యాసంస్థలలో ఒకటైన కేఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలో 2026–27 విద్యా సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్ల కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను ప్రారంభించినట్లు అడ్మిషన్స్ డైరెక్టర్ డా.జె.శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్(ఐపీఈ), సీబీఎస్ఈ, జేఈఈ స్కోర్ల ఆధారంగా విద్యార్థులకు అడ్మిషన్లు కల్పించనున్నట్లు తెలిపారు. నగరంలోని అజీజ్‌నగర్, బాచుపల్లి, కేఎల్‌హెచ్ గ్లోబల్ బిజినెస్ స్కూల్ కొండాపూర్‌లకు సంబంధించిన కౌన్సెలింగ్ మే 17, 18, 19 తేదీల్లో, విజయవాడ క్యాంపస్‌కు మే 27, 28, 29 తేదీల్లో కౌన్సెలింగ్ చేపట్టనున్నట్లు తెలిపారు. ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్, అగ్రికల్చర్, లా, సైన్సెస్ అండ్ హ్యూమానిటీస్, కామర్స్, ఫుడ్ టెక్నాలజీ వంటి విభాగాల్లో అండర్‌గ్రాడ్యుయేట్, పోస్ట్‌గ్రాడ్యుయేట్ కోర్సులకు అడ్మిషన్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.

## కాలభైరవ స్వామి ఆలయంలో అమావాస్య ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాలభైరవ స్వామి ఆలయ కమిటీ





**ఉప్పల్, మే 16, ప్రజా జ్యోతి:** ఉప్పల్ బాగయత్ లో గల స్వయంభు కాలభైరవ స్వామి దేవాలయంలో అమావాస్య సందర్భముగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఉదయము 05.45గ. నుండి 06.45గ వరకు భక్తుల చే స్వామి వారికి పంచామృత అభిషేకం చేయించడం విశేషం. 7.50గ. నవగ్రహ, విగ్నేశ్వర, ప్రత్యంగిరా, వారాహి, అష్ట కాలభైరవుల హోమం జరగడం విశేషం. 12.05గ. అన్న ప్రసాద వితరణ. సుకుమార్ ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారికి వారి కుటుంబ సభ్యులకు స్వామి వారి ఆశీస్సులు అనుగ్రహం ఉండాలని ఆలయ కమిటీ కోరారు, ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాలభైరవ స్వామి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని ఆలయ కమిటీ శాలువాతో సన్మానించి ప్రసాద వితరణ తో పాటు ఆలయ అర్చకులు రామకృష్ణ పంతులు కన్నయ్య పంతులు స్వామివారి ఆశీస్సులను అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు
భక్తులు అనేక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు

## గ్రామీణ యువతకు క్రీడా ప్రోత్సాహం

- ఆర్ట్ ఆఫ్ గివింగ్ సంస్థ వాలీబాల్ సామాగ్రి పంపిణీ




**వికారాబాద్ ప్రతినిధి, మే 16(ప్రజా జ్యోతి):** గ్రామీణ ప్రాంతాల్లోని యువతలో క్రీడా ప్రతిభను వెలికితీసి, వారికి ప్రోత్సాహం అందించాలనే లక్ష్యంతో ఆర్ట్ ఆఫ్ గివింగ్ స్వచ్ఛంద సంస్థ ముందుకు వచ్చింది. ఈ నేపథ్యంలో వికారాబాద్ మండలంలోని జైదుపల్లి, గోధుమగూడ గ్రామాలు, దారూర్ మండలంలోని తరిగోపుల గ్రామానికి చెందిన వాలీబాల్ క్రీడాకారులకు క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఆర్ట్ ఆఫ్ గివింగ్ వికారాబాద్ జిల్లా కోఆర్డినేటర్ కొండంపల్లి బస్వరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామీణ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడం, అలాగే గ్రామాల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. క్రీడా సామాగ్రి అందుకున్న యువకులు ఆనందం వ్యక్తం చేస్తూ, తమకు మద్దతుగా నిలిచిన ఆర్ట్ ఆఫ్ గివింగ్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టనున్నట్లు సంస్థ ప్రతినిధులు వెల్లడించారు.

## జెపి దర్గాకు రాష్ట్ర మైనార్టీ చైర్మన్ ఇఫ్రాన్ అలీ

స్వాగతం పలికిన ఉపసర్పంచ్ ఎస్డి సిరాజ్

మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేసిన ఇఫ్రాన్ అలీ





**కొత్తూర్ మే 16 (ప్రజా జ్యోతి):** కొత్తూరు మండలంలోని ఇముల నర్వ సమీపంలోని ప్రసిద్ధిగాంచిన జేపీ దర్గాకు రాష్ట్ర మైనార్టీ చైర్మన్ మహమ్మద్ ఇఫ్రాన్ అలీ విచ్చేశారు. ఆయనకు ఉపసర్పంచ్ ఎస్ డి సిరాజ్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి శాలువతో సన్మానించారు. అనంతరం దర్గాలో మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర మైనార్టీ చైర్మన్ మాట్లాడుతూ.. జాంగిర్ బాబా ఆశీస్సులతో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిలో దూసుకుపోతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, నాయకులు మహమ్మద్ ఇబ్రహీం, అబ్దుల్ ఖదీర్,మహబూబ్ యూసఫ్,బిన్ నజార్, తదితరులు పాల్గొన్నారు.


## కుత్బుల్లాపూర్‌లో సమస్యలపై ఎమ్మెల్యే స్పందించాలి : కాంగ్రెస్ మైనారిటీ నేత సయ్యద్ షఫీ

- ప్రజలకు చెప్పులు అరిగేలా తిప్పుతున్న ఎమ్మెల్యే..!!!
- వినతి పత్రాలు తీసుకొని పక్కకు పడేస్తున్న వైనం...!!!
- ప్రజల్లో నిరాశ వ్యక్తమవుతున్న పట్టించుకోని ఎమ్మెల్యే..!!!



**కుత్బుల్లాపూర్ మే 16(ప్రజా జ్యోతి ):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ప్రజా సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నప్పటికీ స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ వాటిపై సరైన దృష్టి పెట్టడం లేదని 125 డివిజన్ కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షుడు సయ్యద్ షఫీ విమర్శించారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలమవుతూ హంగులు, ఆర్భాటాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన ఆరోపించారు.హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా చెప్పుకుంటూ తిరుగుతున్నప్పటికీ నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల సమస్యలు, కాలనీల అభివృద్ధి, ప్రజల ఇబ్బందులపై ఎమ్మెల్యే స్పందించడం లేదని పేర్కొన్నారు. ఎమ్మెల్యే పదవికి తగిన విధంగా పనిచేయకుండా ఆ పదవికి మచ్చ తెస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. ఇక అధికారంలో లేకపోయినా కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇంచార్జ్ కొలను హనుమంత్ రెడ్డి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని సయ్యద్ షఫీ తెలిపారు. ప్రజల మధ్య ఉంటూ అనేక అభివృద్ధి కార్యక్రమాలకు సహకరిస్తున్నారని కొనియాడారు . ప్రజా సమస్యలను పరిష్కరించలేకపోతే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మరో వ్యక్తికి అవకాశం ఇవ్వాలని సయ్యద్ షఫీ డిమాండ్ చేశారు.

## కలెక్టరును కలిసిన టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు ఊటు యశ్వంత్



**ఇబ్రహీంపట్నం మే 16 ప్రజాజ్యోతి:** జిల్లా కలెక్టరును మర్యాదపూర్వకంగా కలిసిన టిఎన్జీవో నూతన కమిటీ సభ్యులు యశ్వంత్, శ్రీనివాసరావు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ నారాయణ రెడ్డిని, నూతనగా ఎన్నికైన టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు ఊటు యశ్వంత్, కార్యదర్శి శ్రీనివాస్ రావుతో పాటు నూతన కార్యవర్గం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన టీఎన్జీవో నేతలను కలెక్టర్ అభినందించారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి చొరవ చూపాలని కలెక్టర్ విన్నవించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ రావు, వైస్ ప్రెసిడెంట్ రంగయ్య, కే. శశ్రీనివాస్, నేతలు గాయత్రి ,వాణి, సమంత, ఎండి గౌస్, వెంకటేష్, శివతేజ, శ్రీపతి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన తెలంగాణ స్టేట్ ప్రోటోకాల్ కో ఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి

- ఉచిత వైద్య శిబిరాన్ని కాలని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చిన బికేఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ మే 16(ప్రజా జ్యోతి ):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని 278 డివిజన్ గాజులరామారం ,సుభాష్ చంద్రబోస్ నగర్ లోని 39 వ ఉచితంగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన తెలంగాణ స్టేట్ ప్రోటోకాల్ &కో ఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి .తదనంతరం వారు మాట్లాడుతూ, కాలని వాసులు ఈ ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని మీడియా సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ అహ్మద్,షేక్ సల్మాన్,మహమ్మద్ షఫీ, మహమ్మద్ మోహిన్,కావాలి గణేష్,గంట శివారెడ్డి,పృథ్వీ,దేవేందర్ రెడ్డి, కిష్టారెడ్డి,మరియు బికేఆర్ ఫౌండేషన్ సభ్యులు,మరియు కాలని వాసులు పాల్గొన్నారు.

## వనస్థలిపురం ఏరియా హాస్పిటల్‌లో సిటీ స్కాన్ సేవలు వెంటనే ప్రారంభించాలి

- చింతల రవికుమార్ గుప్తా




**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** వనస్థలిపురం డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు చింతల రవికుమార్ గుప్తా ఆధ్వర్యంలో నాయకులు ఈరోజు వనస్థలిపురం ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ నాగేందర్‌ను కలిసి సిటీ స్కాన్ పరికరాన్ని తక్షణమే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని వినతి పత్రం సమర్పించారు. ఆరు నెలల క్రితం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో హాస్పిటల్‌కు సిటీ స్కాన్ పరికరం మంజూరైనప్పటికీ ఇప్పటివరకు సేవలు ప్రారంభం కాలేదని చింతల రవికుమార్ తెలిపారు. ముఖ్యంగా గర్భిణీలు, అత్యవసర రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి మళ్లీ తీసుకెళ్లి త్వరితగతిన సేవలు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. దీనిపై స్పందించిన సూపరింటెండెంట్ నాగేందర్, వారంరోజుల్లో సిటీ స్కాన్ సేవలను అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కొలిశెట్టి సంజయ్ కుమార్ ఫేస్ ఫోర్ కాలనీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి జనరల్ సెక్రెటరీ శ్రీధర్ రావు టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్ ఉపాధ్యక్షులు ఆనందరాజు పార్థివాడ బస్తీ అధ్యక్షులు శక్తి కిషోర్ పరమేశ్వర్ గౌడ్ విజయ్ కిషోర్ వంశీధర్ మరియు బిఆర్ఎస్ నాయకులు, కాలనీ ప్రతినిధులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## డీజీపీ సీవీ ఆనంద్ ను మర్యాదపూర్వకంగా కలసిన రవీందర్ యాదవ్

- నూతన డీజీపీగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శుభాకాంక్షలు వెల్లడి
- పోలీస్ వ్యవస్థను మరింత ఉన్నత స్థానానికి తీసుకువెళ్లాలని ఆకాంక్ష
- శేరిలింగంపల్లి నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించాలని విన్నపం
- జీరో క్రైమ్ రేట్ సాధించేలా చూడాలని కోరిన చిర్రా రవీందర్ యాదవ్




**శేరిలింగంపల్లి,మే 16 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన సీవీ ఆనంద్ తో శేరిలింగంపల్లి ఉద్యమ నాయకులు, భారాస సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సీవీ ఆనంద్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. 1991 బ్యాచ్‌కు చెందిన ఈ సీనియర్ ఐపీఎస్ అధికారి, తన సుదీర్ఘ అనుభవంతో రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణను సమర్థవంతంగా కొనసాగించాలని, పోలీస్ వ్యవస్థను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తూ.. ఆయన పదవీకాలం విజయవంతం కావాలని కోరుకుంటున్నామని స్పష్టం చేశారు.తెలంగాణ రాష్ట్ర పోలీస్ వ్యవస్థకు సీవీ ఆనంద్ అనుభవం,నాయకత్వం, సేవా భావం మరింత శక్తినివ్వాలని కోరుకున్నట్లుగా చిర్రా రవీందర్ యాదవ్ పేర్కొన్నారు. హైదరాబాద్ లోని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఐటీ విస్తరించిందని,అత్యధిక జనాభా ఉన్నారని,ఆ ప్రాంతంపై నిఘాను పటిష్టం చేయాలని కోరినట్లుగా చిర్రా రవీందర్ యాదవ్ తెలిపారు. అలాగే జీరో క్రైమ్ రేట్ సాధించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

## పెంచిన ధరలతో మోడీ ప్రభుత్వం సామాన్యుడిపై పెను భారం

పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు వెంటనే ఉపసంహరించుకోవాలి

----బండ్లగూడ జాగిర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హరీష్ గౌడ్



**రాజేంద్రనగర్, మే 16 (ప్రజా జ్యోతి):** పెంచిన ధరలతో మోడీ ప్రభుత్వం సామాన్యుడిపై పెను భారం మోపిందని బండ్లగూడ జాగీర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హరీష్ గౌడ్ అన్నారు. ఇటీవల వివిధ రాష్ట్రాల్లో జరిగిన శాసనసభ ఎలక్షన్లను లక్ష్యంగా పెట్టుకొని పని చేసిన మోడీ ప్రభుత్వం, ఎలక్షన్స్ అయిపోగానే పెట్రోల్, డీజిల్ విషయంలో మళ్లీ సామాన్యుడికి అన్యాయం చేసిందని పేర్కొన్నారు. నిత్యవసర సరుకుల ధరలు ఆధారపడి ఉండే పెట్రోల్ మరియు డీజిల్ ధరలు పెరగడం వల్ల వాటి ధరలు కూడా పెరిగే అవకాశం ఉందని అన్నారు. మొన్నటి వరకు ఎటువంటి ధరలు పెంచం అని ప్రకటించిన మోడి ప్రభుత్వం శాసనసభ ఎలక్షన్ల ఓట్ల కోసం సామాన్యుడిని వాడుకుందని అన్నారు. ఎన్నికలు గడిచి నెల రోజులు తిరగకముందే పెట్రోల్, డీజిల్ మీద అమాంతం మూడు రూపాయలకుపైగా పెంచడం ఏమైనా చర్య అన్నారు.కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు విధించే సుంకాలను తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంటే ఆర్థిక ద్రవయోల్బణం పెరిగే అవకాశం ఉండదని, పెట్రోల్, డీజిల్ ను జిఎస్టి పరిధిలోకి తీసుకొని వస్తే సామాన్యుడికి లాభం చేకూరుతుందని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు వెంటనే తగ్గించి సామాన్యులకు ఊరట కల్పించాలన్నారు.

# ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి





---రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

- లైబ్రరీ డే సందర్భంగా మణికొండ ప్రభుత్వ పాఠశాలలో లైబ్రరీని ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్, మే 16 (ప్రజా జ్యోతి):** ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చేయడం జరుగుతుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. విద్య వారోత్సవాల సందర్భంగా శుక్రవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండ ప్రభుత్వ పాఠశాలలో లైబ్రరీ డే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగానికి అధిక ప్రాధాన్య తనిచ్చి, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలికవస్తున్నాం కల్పించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు ఆధునిక పద్ధతిలో బోధించేందుకు ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. ప్రతి పాఠశాలలో డిజిటల్ మౌలిక వసతులు ఏర్పాటు విద్యార్థుల కోసం ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్, వర్క్ బుక్స్, నోట్ బుక్ లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం మధ్యాహ్న భోజనంతో పాటు అల్పాహారం, గుడ్లు, రాగి జావా ఇవ్వడంతో పాటు మధ్యాహ్న భోజనం సన్నబియ్యంతో పెట్టడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు లైబ్రరీలో పాఠ్య పుస్తకాలతో పాటు



జ్ఞానాన్ని పెంపొందించేందుకు మన గ్రంథాలను కూడా తప్పకుండా చదవడం విద్యలో మరింత ప్రావీణ్యత సాధించవచ్చని అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నిరంజన్, గుడిమలకపూర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ తలారి మల్లేష్, మణికొండ మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణ రెడ్డి, నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ శ్రీరాములు,మణికొండ మాజీ సర్పంచ్ యాలాల నరేష్, నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, శ్రవణ్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ధరలు అదుపు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం

- మోడీ హాయంలో కార్పొరేట్లు, పెట్టుబడిదారులకు లాభాలు

-సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య

**రాజేంద్రనగర్, మే 16 (ప్రజా జ్యోతి):** ధరలను అదుపు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం అయిందని సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి, జాతీయ నాయకుడు పాలమాకుల జంగయ్య పేర్కొన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలను నిరసిస్తూ సిపిఐ శంషాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని హైదరాబాద్- బెంగుళూరు జాతీయ రహదారిపై జరిగిన నిరసన కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా సిపిఐ కార్యదర్శి పాలమాకుల జంగయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ పై మూడు రూపాయల చొప్పున ధరలు పెరిగాయని, ఈ ధరల పెరుగుదల సామాన్యులపై తీవ్ర ప్రభావాన్ని చూపిందని జంగయ్య విమర్శించారు.కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ దోపిడి వర్గాలకు కొమ్ముకాస్తూ సామాన్య ప్రజలను గాలికి వదిలేసిందని దాని ఫలితంగానే వంట గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు పెరుగుతున్నాయని ఆయన తెలిపారు. ప్రజలు తిరుగుబాటు వైపు రాకుండా మతాన్ని కులాన్ని జైశ్రీరామ్ నినాదాలతో పక్కదారి పట్టించే ప్రయత్నం బిజెపి ప్రభుత్వం చేస్తున్నదని ఆయన విమర్శించారు.




సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ.ఎన్నికలకు ముందు ప్రజలకు చాలా హామీలు ఇచ్చారు.ఏ ఒక్క హామీ అమలు చేయలేదని పర్వతాలు మండిపడ్డారు.అమెరికా, ఇజ్రాయిల్, ఇరాన్ పైన చేస్తున్న యుద్ధం వల్ల పెట్రోల్ డీజిల్ వంటగ్యాస ధరలు పెరుగుతున్నాయని దీనిని అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు రామకృష్ణ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు యాదగిరి, మండల కార్యదర్శి చందు యాదవ్,నాయకులు ప్రవీణ్ కుమార్ గౌడ్, శ్రీనివాస్, నారాయణ, రఘు, మధు,శ్రీను, అనిత తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి!

డి.కిషన్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు.



**ఇబ్రహీంపట్నం మే 16 ప్రజాజ్యోతి:** కేంద్ర బిజెపి ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి ఆదిభట్ల సర్కిల్ తుర్కయంజాల్ డివిజన్ పరిధిలోని నాగార్జున సాగర్ రహదారి బ్రాహ్మణపల్లి చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించి ప్లకార్డులతో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు డి కిషన్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో నాలుగు రాష్ట్రాలు ఓ కేంద్ర పాలిత ప్రాంతంలో జరిగిన ఎన్నికల ముందు వరకు ఎలాంటి ధరలను పెంచబోమని నమ్మ బలికిన కేంద్ర బిజెపి ప్రభుత్వం ఎన్నికలు ముగియగానే పెట్రోల్, డీజిల్ పైన మూడు రూపాయల పైచిలుకు ధరలు పెంచడం అంటే ప్రజలను మోసం చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్రోల్ డీజిల్ పై పెంచిన ధరలను, ఎక్సైజ్ సుంకాలను వెంటనే తగ్గించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై పడుతున్న భారాలను నివారించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం దేశంలోని అంబానీ అదానీలకు దేశ సంపదను కట్టడపెట్టడంతోపాటు, భారత విదేశాంగ విధానాన్ని అమెరికాకు తాకట్టు పెడుతుందని, వెంటనే అమెరికాతో కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందాన్ని వెంటనే రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ప్రతి ధరలకు అమెరికన్ సామ్రాజ్యవాదం, దేశీయ పెట్టుబడిదారులే ప్రధాన కారణమని అన్నారు. పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించకపోతే ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తుర్కయంజాల్ నాయకులు పి శ్రీనివాసులు ఐతరాజ్ కృష్ణ బడుగు మాల్యాద్రి మద్దెల యాదయ్య సిఐటియు నాయకులు ఆటో డ్రైవర్లు గుడ్ల వినోద్ కుమార్ గుండ బాలరాజ్ బండ బీరప్ప శ్రీనివాస్ నాగరాజు లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

- ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన ఫలితాలు
- ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల పాఠశాలలో అడ్మిషన్లు పెరిగాయి
- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- శంషాబాద్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ఎస్ఎస్ఎస్సీ లో టాప్ మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





**రాజేంద్రనగర్, మే 16 (ప్రజా జ్యోతి)** విద్యారంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట చేసిందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. విద్య వారోత్సవాల సందర్భంగా శంషాబాద్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ఎస్ఎస్సి ఇంటర్ పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులను శనివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని ఎంపిటిఓ కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శాలువాలతో ఘనంగా సన్మానించి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగానికి అధిక ప్రాధాన్య తనిచ్చి, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలికవస్తున్నాం కల్పించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు ఆధునిక పద్ధతిలో బోధించేందుకు ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. ప్రతి పాఠశాలలో డిజిటల్ మౌలిక వసతులు ఏర్పాటు విద్యార్థుల కోసం ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్, వర్క్ బుక్స్, నోట్ బుక్ లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం మధ్యాహ్న భోజనంతో పాటు అల్పాహారం, గుడ్లు, రాగి జావా ఇవ్వడంతో పాటు మధ్యాహ్న భోజనం సన్నబియ్యంతో పెట్టడం జరుగుతుందన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్ర స్థాయిలోనే మెరుగైన ఫలితాలు వచ్చాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల పాఠశాలలో విపరీతంగా అడ్మిషన్లు పెరిగాయి అన్నారు.

ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్, ఎంపీడీవో మున్ని, ఎంపీఓ రమేష్ గౌడ్,నాయకులు నీరటీ రాజు ముదిరాజ్, బండి గోపాల్ యాదవ్, మహేందర్ ముదిరాజ్, ఆనంద్, సతీష్ యాదవ్, మేకల వెంకటేష్, నీళ్ల శ్రీధర్ గౌడ్, దండు ఇస్తారి, రమేష్ యాదవ్, ఆంజనేయులు, రవి, బాల్ రాజ్, రవీందర్ నాయక్ శంషాబాద్ మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ మినీ శిల్పారామం లో సాంస్కృతిక కార్యక్రమాలు

వైభవంగా కూచిపూడి నృత్య ప్రదర్శన



**ఉప్పల్, మే 16, ప్రజా జ్యోతి :** ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఈరోజు అభినయ కూచిపూడి కళాక్షేత్రం నాట్య గురువులు పావని శ్రీలత శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో రంగపూజ, నమశ్శివాయ, విన్నపాలు, శంకర శ్రీగిరి, అయమేవ మొదలైన అంశాలను కళాకారులూ ఐశ్వర్య, అక్షయ, హరిణి, హ్రితిక, ఇషా, లాస్య, నైనికా, లాస్య, నివ్రితి, షణ్ముఖ, మీనాక్షి, తరుణీ, ఆధ్య శ్రీ, దీక్ష, కతన్య, మానస, మీనాక్షి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కూలర్ల పంపిణీ

- కాలేరు యమునా బాయి ట్రస్ట్, ఉప్పల్ ప్రెస్ క్లబ్(పి, ఈ) ఆధ్వర్యంలో
- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా పంపిణీ,






**ఉప్పల్, మే 16, ప్రజా జ్యోతి :** కాలేరు యమునాబాయి ట్రస్ట్, ఉప్పల్ ప్రెస్ క్లబ్ (పీ అండ్ ఈ) సంయుక్త ఆధ్వర్యంలో ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం మధ్యాహ్నం 2:30 గంటలకు కూలర్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కూలర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవి కాలంలో రోగులకు, వైద్య సిబ్బందికి ఉపశమనం కలిగించేలా ఈ కూలర్లు ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. సమాజంలో సేవాభావంతో పనిచేస్తున్న కాలేరు యమునాబాయి ట్రస్ట్ ప్రతినిధులను, ప్రజా సమస్య లను నిరంతరం వెలుగులోకి తీసుకువస్తూనే సామాజిక కార్యక్రమాల్లోనూ ముందుండి పాల్గొంటున్న ఉప్పల్ ప్రెస్ క్లబ్( ప్రింట్, ఎలక్ట్రానిక్) సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలకు అవసరమైన సమయంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయమని, సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చే సంస్థలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రజా ప్రయోజన కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు. కాలేరు యమునా బాయ్ ట్రస్ట్ చైర్మన్ కాలేరు జై నవీన్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ట్రస్ట్ పేరుతో అనేక సేవాకార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు. ఉప్పల్ ప్రెస్ క్లబ్ (ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా) అధ్యక్షులు వడ్డేపల్లి కిషోర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల ను వెలుగులోకి తీసుకురావడం తో పాటు సేవ చేయాలన్న దృక్పథంతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. త్వరలోనే క్లబ్ సభ్యులందరికీ ఇన్సూరెన్స్ కార్యక్రమం చేపట్టినట్లు మెగా హెల్త్ క్యాంపు నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమం లో ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ సౌశిల్యారాణి, ఫార్మసిస్ట్ నగేష్, ఉప్పల్ ప్రెస్( క్లబ్ ప్రింట్ ఎలక్ట్రానిక్ ) ప్రధాన కార్యదర్శి ఆనంద నరసింహారెడ్డి,(అనుదీప్)ముఖ్య సలహాదారులు కంచుకట్ల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ పయ్యావుల సంతోష్, ఉపాధ్యక్షులు ఎడపాక సురేష్, బోడ ప్రవీణ్, ఓరుగంటి నరేందర్, కార్యనిర్వాహణ కార్యదర్శి కే కరుణాకర్ గౌడ్, జాయింట్ సెక్రెటరీ డి దేవకుమార్, సంస్కృతిక కార్యదర్శి షేక్ యాకూబ్ పాషా, కోశాధికారి రెడ్డి మల్ల యాదగిరి, జి సోనీ శ్రీ బి ఆర్ ఎస్ నాయకులు అన్య బాలకృష్ణ, జెట్టా కిషోర్ నరేందర్ రాజు, సంజయ్ జెన్, ఏకాంతరావు సూరం శంకర్ మాస శేఖర్, నిరంజనా చారి, కైసర్ ఖదీర్, రవి ప్రసాద్, గణేష్ నేత, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.




# జాతీయ కీటకజనిత వ్యాదులపై ప్రజలకు అవగాహన ర్యాలీ

- కీటకజనిత వ్యాధులపై ప్రజలకు అవగాహన ఉండాలి
- వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి
- డీఎంహెచ్వో లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహణ

**ఇబ్రహీంపట్నం మే 16 ప్రజాజ్యోతి:** తెలంగాణ ప్రభుత్వం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ-రంగారెడ్డి, పోస్ట్ పాత్రూం యూనిట్ ప్రాంత ప్రజలకు, ప్రభుత్వం దోమల ద్వారా వచ్చే వ్యాధులపై, ప్రభుత్వ అధికారులు మెరుగైన అవగాహనా కొరకు ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల ఆరోగ్య కార్యక్రమములో బాగంగా శనివారం జాతీయ కీటకజనిత వ్యాదులపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని, డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ లక్ష్మీ ప్రసన్న జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. (చీజఎదీణజూ) దోమల నుండి వచ్చే మలేరియా, డెంగ్యూ, చికన్ గున్యా, మెదడువాపు, బోదకాల వంటి మొదలగు వ్యాధులు ప్రభలకుండా ప్రతి ఒక్కరు ఇంటిలో ఇంటి చుట్టు ఎక్కువ రోజులు నీటి నిలువ లేకుండ చూసుకోవాలి, ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలి అని చీజఎదీణజూ పై ర్యాలీ నిర్వహించి, ప్రజలకు అవగాహనా కల్పించడం జరిగిందని డాక్టర్ లక్ష్మీప్రసన్న అన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం డివిజన్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బి రామయ్య, ప్యార మెడికల్ ఆఫీసర్ మసూద్ అలి, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ హెమ్ లాల్, ఆరోగ్య బోధకురాలు బ్రిజితమ్మ, సూపర్ వైజర్ వైయోల, మహిళ ఆరోగ్య కార్యకర్త మేరీ, ల్యాబ్ టెక్నిసియన్ వేణు, ఐసిటిసి కౌన్సిలర్ అనిల్, ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్త, ప్రజలు పాల్గొని చీజఎదీణజ డెంగ్యూ మలేరియా ర్యాలి కార్యక్రమమును విజయవంతం చేయడం జరిగింది.



# విద్యుత్ ప్రమాదంపై వెంటనే స్పందించిన కౌన్సిలర్ బేగం బీ వజీర్

- గాయపడిన చిన్నారులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేత

**మొయినాబాద్, మే 16 (ప్రజా జ్యోతి):** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్ నగర్ 2 వ వార్డు లో చోటుచేసుకున్న విద్యుత్ ప్రమాద ఘటనపై స్థానిక కౌన్సిలర్ బేగం బీ వజీర్ స్పందించి బాధిత చిన్నారులను పరామర్శించారు. ముస్లిం శ్మశానవాటిక రోడ్డు పక్కన గతంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ దిమ్మె ఎత్తు తక్కువగా ఉండటంతో, కొత్తగా ఎత్తైన దిమ్మె ఏర్పాటు చేసే వరకు తాత్కాలికంగా ఇనుప స్టాండు పై ట్రాన్స్ఫార్మర్‌ను ఉంచినట్లు తెలిసింది.

ఈ క్రమంలో జరిగిన ప్రమాదంలో ఇద్దరు చిన్నారులు గాయపడిన విషయం ఆలస్యంగా వెలుగులోకి రావడంతో కౌన్సిలర్ బేగం బీ వజీర్ వెంటనే స్పందించారు. ఘటన జరిగిన వారం రోజుల తర్వాత తమ దృష్టికి వచ్చినప్పటికీ, స్థానికులను అడిగి పూర్తి వివరాలు తెలుసుకుని విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడారు. సమస్య తీవ్రతను వివరించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరగా అధికారులు స్పందించి తాత్కాలిక ఇనుప స్టాండు పై ఉన్న ట్రాన్స్ఫార్మర్‌ను ఎత్తుగా ఏర్పాటు చేసిన కొత్త దిమ్మెపై అమర్చారు.

అనంతరం గాయపడిన చిన్నారులను పరామర్శించిన కౌన్సిలర్ వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అన్ని ప్రాంతాల్లో విద్యుత్ భద్రతా చర్యలు కట్టుదిట్టం చేయాలని విద్యుత్ అధికారులను కోరారు. అలాగే బాధిత కుటుంబాలకు శాఖ తరఫున ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేయగా, అధికారులు పై అధికారులతో మాట్లాడి సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.





## పాండురంగ నగర్ వీకర్ సెక్షన్‌లో ప్రజా సమస్యలపై

# మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ పర్యటన

కమ్యూనిటీ హాలు పునరుద్ధరణ, నీటి సరఫరా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ

**కూకట్ పల్లి, మే 16 (ప్రజా జ్యోతి) :** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ పాండురంగ నగర్ వీకర్ సెక్షన్ ప్రాంతంలో శనివారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా కమ్యూనిటీ హాల్ పై అంతస్తులో జరిగిన షార్ట్ సర్క్యూట్ కారణంగా హాలు పూర్తిగా దెబ్బతిన్నప్పటికీ ఇప్పటివరకు పునరుద్ధరణ పనులు చేపట్టలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ వైరింగ్ మొత్తం కాలిపోవడంతో హాలు వినియోగానికి పనికిరాకుండా మారిందని తెలిపారు. దీంతో బస్తీ ప్రజలు వివిధ కార్యక్రమాలు నిర్వహించు కోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. అదేవిధంగా ప్రాంతంలో తాగునీటి సరఫరా తరచూ అంతరాయం కలుగుతోందని, ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు శ్రావణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను ఓపికగా విన్న ఆయన వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కార మార్గాలను అన్వేషిస్తానని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా తూము శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలన్నింటినీ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుదృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేలా కృషి చేస్తానన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు అందేలా నిరంతరం పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, బస్తీ అధ్యక్షులు అశోక్, రవీందర్, శ్రీనివాస్, మఖ్బల్, కరుణాకర్, రవి, సంపత్, నాని, ఆనంద్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.



## అమావాస్య సందర్భంగా ఆర్యవైశ్య సంఘం

.అన్నదాన కార్యక్రమం

అన్నప్రసాద పంపిణీ ప్రారంభించిన ముద్దం మల్లికార్జున్ యాదవ్





**బోయిన్ పల్లి, మే 16.(ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్ పల్లి ప్రాంతంలోని అస్మత్‌పేట్ అంబేద్కర్ చౌరస్తాలో ఆర్యవైశ్య సంఘం బోయిన్ పల్లి ఆధ్వర్యంలో అమావాస్య అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఓల్డ్ బోయిన్ పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తనయుడు ముద్దం మల్లికార్జున్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై అమావాస్య అన్నప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. ప్రతి అమావాస్య రోజున భక్తులకు, పేదలకు అన్నప్రసాదం అందించడం ఆనందంగా ఉందన్నారు. సమాజ సేవలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం బోయిన్ పల్లి కమిటీ సభ్యులు ఎస్ బాలేశం, ఎన్ రమేష్, ఎం వీరేశం, కే రామచందర్, టి రాజేశ్వర్, బి చంద్రశేఖర్, గంధే శేఖర్, టి శ్యాంసుందర్, బొమ్మ శ్రీనివాస్, వై సత్యమూర్తి, సురేష్, పీవీ రావు గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

## 44వ వివాహ మహోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు: జంపన దంపతుల

. జంపన దంపతులను శాలువాతో సత్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు





**బోయిన్ పల్లి,మే 16.(ప్రజా జ్యోతి):**కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్, బోర్డు మాజీ సభ్యురాలు జంపన విద్యావతి దంపతులు తమ 44వ వివాహ మహోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నతోకట్టలోని హనుమాన్ ఆలయం, న్యూ సిటీ కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, బాపూజీనగర్‌లోని శ్రీ దేవి నల్ల పోచమ్మ ఆలయాల్లో ప్రత్యేక అర్చనలు చేసి దేవతలను దర్శించుకున్నారు. పూజల అనంతరం ఆలయ అర్చకులు దంపతులను ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు జంపన ప్రతాప్‌కు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్ ముదిరాజ్, అజిత్ కళ్యాణ్, రామారావు, పుట్టి నరసింహ, రెజ్లింగ్ కోచ్ సాయిబాబా యాదవ్, సురేష్, యాదగిరి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## స్వయం సహాయక సంఘాల ఆధారిత కమ్యూనిటీ క్రెచ్ ప్రారంభం

**హైదరాబాద్, మే 1?6 (ప్రజా జ్యోతి) :** పట్టణ ప్రాంతాల్లో తక్కువ ఆదాయ వర్గాలకు అందుబాటు ధరల్లో బాలల సంరక్షణ సేవలను అందించేందుకు మొబైల్ క్రెచెస్, మిషన్ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ పావర్టీ ఇన్ మునిసిపల్ ఏరియాస్(మెప్మా), జిహెచ్ఎంసీ సంయుక్తంగా నగరంలో స్వయం సహాయక సంఘాల(ఎస్జీహెచ్) ఆధ్వర్యంలో కమ్యూనిటీ శిశు క్రెచ్ కేంద్రాన్ని మెప్మా మిషన్ డైరెక్టర్ డి.దివ్య ఐఏఎస్ చెట్ల మీద ప్రారంభించినట్లు నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ పేద కుటుంబాలు ఎదుర్కొంటున్న రెండు కీలక సమస్యలు, సురక్షితమైన బాలల సంరక్షణ సేవలు, మహిళలకు ఉపాధి అవకాశాలు ఈ కేంద్రం ద్వారా పరిష్కారం పొందనున్నాయని పేర్కొన్నారు. 'కేర్ సర్కిల్స్' మోడల్ ద్వారా స్థానిక ఎస్జీహెచ్ మహిళలకు శిక్షణ ఇచ్చి 'కేర్‌ప్రెన్యూర్స్'గా నియమిస్తూ, తమ సమాజంలోనే చిన్నారుల సంరక్షణ కేంద్రాలను నిర్వహించేలా అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ కె.సత్యనారాయణ, జిహెచ్ఎంసీ యూసీడీ జాయింట్ కమిషనర్ దేవేందర్ రెడ్డి, మెప్మా ప్రతినిధి సుజాత, యూఎన్డీపీ ప్రతినిధి కరీనా, జిహెచ్ఎంసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ పద్మ, మాజీ కార్పొరేటర్ మహ్మద్ అబ్దుల్ సలామ్ షాహిద్ పాల్గొన్నారు.



## దేవుని పడకల్ లో ఉచిత వాలీబాల్ సమ్మర్ క్యాంప్ ప్రారంభం

**తలకొండపల్లి,మే 16 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని దేవుని పడకల్ గ్రామంలో శనివారం ఉచిత వాలీబాల్ సమ్మర్ క్యాంపును గ్రామ సర్పంచ్ కనుగుల అనిత మల్లేష్ ప్రారంభించారు. వాలీబాల్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఉచిత శిక్షణ శిబిరం సర్పంచ్ సహకారంతో నిర్వహించడం జరుగుతుంది. వాలీబాల్ పై మంచి అనుభవం ఉన్నటువంటి కోచ్ అంబటి మహేష్ నేషనల్ గోల్డుమెడలిస్ట్ కోచింగ్ ఇవ్వడం జరుగుతుందనీ సర్పంచ్ పేర్కొన్నారు. గ్రామీణ క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమంలో యూత్ ప్రెసిడెంట్ పి. మహేష్,కార్యదర్శి ఏడ్ల రాజు,ఆర్.శ్రీకాంత్,ఉపసర్పంచ్ అంబటి వెంకటేష్,వార్డు సభ్యులు కడమోని రాము,మాదవి మల్లేష్,రాజమోని జ్యోతి లక్ష్మయ్య,యూత్ సభ్యులు మరియు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



## కూకట్ పల్లిలో కట్టు గాజుల షాప్ ను ప్రారంభించిన మాజీ శాసనసభ స్పీకర్ మధుసూదనాచారి



**కూకట్ పల్లి, మే 16 (ప్రజా జ్యోతి) :** కట్టు గాజులకు ఎంతగానో పేరుగాంచిన వెంకటరమణ కట్టు గాజులు, జువెలర్స్ షోరూమ్ కూకట్ పల్లి కెపిహెచ్బి మెట్రో పిల్లర్ 750 దగ్గర వారి 5వ నూతన షో రూమ్ ను అట్టహాసంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ శాసనసభ స్పీకర్ మధుసూదనాచారి హాజరై స్టోర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ బంగారు ప్రియుల కోసం ఎక్కడ కూడా దొరకని లేటెస్ట్ మోడల్స్ ను వినియోగదారులకు అందుబాటులోకి తీసుకొని వచ్చామని అన్నారు. 100 గ్రాముల్లో అయ్యే హారం వెంకటరమణ కట్టు గాజులు జువెలరీస్లో కేవలం 15 గ్రాములకే దొరుకుతుందని అన్నారు. 20 గ్రాముల్లో అయ్యే చైన్ నాలుగు గ్రాములు తయారు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. వినియోగదారులకు సులభంగా వారికి నచ్చిన డిజైన్లను కష్టమైజు చేసి ఇచ్చేలా తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఓపెనింగ్ సందర్భంగా ప్రత్యేక ఆఫర్లను సైతం ప్రకటించారు.

## పెట్రోల్, డీజిల్, కమర్షియల్ గ్యాస్ ధరల పెంపు వెంటనే వెనక్కి తీసుకోవాలి




**ఉప్పల్, మే 16, ప్రజా జ్యోతి :** సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఆందోళన బోడుప్పల్ సర్కిల్ పరిధిలో ఉప్పల్ బస్ డిపో ఎదురుగా వరంగల్ హైవే పై కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం ఇటీవల పెంచిన పెట్రోల్, డీజిల్ మరియు కమర్షియల్ గ్యాస్ ధరలకు నిరసనగా మేడిపల్లి మండల సిపిఐ పార్టీ కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమానికి ఉద్దేశించి రచ్చ కిషన్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం వరుసగా ఇంధన ధరలు పెంచడం వల్ల సామాన్య ప్రజలు, రైతులు, చిన్న వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరిగి ప్రజలపై అదనపు భారం పడుతోందన్నారు. ముఖ్యంగా కమర్షియల్ గ్యాస్ ధరల పెంపుతో చిన్న హోటల్ వ్యాపారులు, వ్యాపార సంస్థలు తీవ్రంగా నష్టపోతున్నాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే పెంచిన ధరలను వెనక్కి తీసుకుని ప్రజలపై పడుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేసింది. లేకపోతే ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు వి బి బాలరాజ్, సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి సిహెచ్ మాధవి, బి కే ఎం యు మండల అధ్యక్షుడ కార్యదర్శులు భూతం ఐలయ్యడ కె మహాలక్ష్మి మండల కౌన్సిల్ సభ్యులు నర్సమ్మ, ఇస్తారి, జి సోమరాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు.

## పోగొట్టుకున్న మొబైల్‌ను తిరిగి అప్పగించిన పోలీసులు



**తలకొండపల్లి, మే16 ప్రజాజ్యోతి:** తలకొండపల్లి మండల పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన వంశీ గౌడ్ అనే వ్యక్తి తన వివో కంపెనీ వై21 మోడల్ మొబైల్ ఫోను పోగొట్టుకున్నాడు. బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు చేశాడు. శనివారం ఇన్స్పెక్టర్ వి.జానకిరాం రెడ్డి సూచనల మేరకు క్రైమ్ కానిస్టేబుల్ జాషువా సాంకేతిక ఆధారాలతో పోగొట్టుకున్న మొబైల్ ఫోను గుర్తించి సదరు వ్యక్తికి ఇన్స్పెక్టర్ చేతుల మీదుగా శనివారం అప్పగించారు. వెంటనే స్పందించి ఫోన్ తిరిగి వచ్చేలా చేసిన పోలీసులకు బాధితుడు కృతజ్ఞతలు తెలిపాడు.

## జూలపల్లిలో ఉపాధి హామీ ఫీడర్ ఛానల్ పనులు ప్రారంభం



**తలకొండపల్లి, మే16 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని జూలపల్లి గ్రామంలో శనివారం ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన ఫీడర్ ఛానల్ పనులను గ్రామ సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్ మరియు ఉపసర్పంచ్ ఇంద్రకంటి శ్రీశైలం గౌడ్ తో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...గ్రామ అభివృద్ధికి ఉపాధి హామీ పథకం పనులు ఎంతో ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. గ్రామ ప్రజల సహకారంతో జూలపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. వేసవి కాలంలో ఎండ తీవ్రత అధికంగా ఉంది కాబట్టి కూలీలు అన్ని విధాలుగా జాగ్రత్తలు తీసుకోవాలని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు బి.అశోక్ ముదిరాజ్, ఉపాధి హామీ కూలీలు, లక్ష్మిదేవి, వెంకటేష్, ప్రజాపతి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ లబ్ధి కొరకే బిఆర్ఎస్ పార్టీ నాయకుల పాదయాత్ర

- నియోజకవర్గంపై ముందు అవగాహన పెంచుకోవాలి
- బండ్లగూడ జాగీలో ఎక్కడ నీటి సమస్య లేదు
- బండ్లగూడ జాగిర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూలపల్లి కృష్ణారెడ్డి

**రాజేంద్రనగర్, మే 16 (ప్రజా జ్యోతి):** రాజకీయ లబ్ధి కొరకే బిఆర్ఎస్ పార్టీ నాయకుల పాదయాత్ర అని బండ్లగూడ జాగిర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూలపల్లి కృష్ణారెడ్డి అన్నారు.

శుక్రవారం బిఆర్ఎస్ నాయకులు కార్తీక్ రెడ్డి, స్వామి గౌడ్, బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు వాక్ ఫర్ వాటర్ అంటూ కిస్మత్పూర్ వివేకానంద స్టాచ్ నుండి బండ్లగూడ చౌరస్తా అంబేద్కర్ స్టాచ్ వరకు నిర్వహించిన పాదయాత్ర పై శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ్లగూడ జాగర్ల ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

ఈ పాదయాత్ర నియోజకవర్గం మీద ఎటువంటి అవగాహన లేని నాయకులు రాజకీయ లబ్ధి గురించి నాలుగేళ్లకు ఒకసారి పబ్లిక్ లోకి వచ్చి ఒక రెండు కిలోమీటర్లు పాదయాత్ర చేయడం అలవాటుగా మారింది అన్నారు. ఈ పాదయాత్రలో కాలనీల వాసులు కాకుండా వాళ్ళ పార్టీకి సంబంధించిన ఇతర ప్రాంతాలకు చెందిన నాయకులను పిలిపించుకొని ఈ రోడ్ షో నిర్వహించారని అన్నారు. పది రోజులకు ఒకసారి వాటర్ ఇవ్వడం లేదని విమర్శించారు. అలాగే ఎమ్మెల్యే నాలుగు సార్లు గెలిచారు, నాలుగు రోజులు సరిగ్గా వాటర్ ఇవ్వలేదని అన్నారు. వారికి ఎటువంటి అవగాహన లేకుండా మాట్లాడడం జరిగిందని మొదట ఈ ప్రాంతం పై అవగాహన పెంచుకొని మాట్లాడితే బాగుంటుంది అన్నారు. ప్రతి కాలనీలలో మూడు రోజులకు ఒకసారి, ఓల్డ్ విలేజ్ లలో డే బై డే నీటి సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ఎప్పుడన్నా వాటర్ పైపులు డ్యామేజ్ అయినప్పుడే లేదా వాల్స్ రిపేర్ లేక మోటార్స్ కాలిపోయినప్పుడే ఇతర కరెంటు ఇబ్బందులు ఏమైనా ఏర్పడినప్పుడు ఒకటి లేదా రెండు రోజులు డిలే జరుగుతాయి అంతకు తప్ప వాటర్ ఎప్పటికప్పుడు వచ్చేలా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కూడా హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులకు స్థానిక నాయకులతో కలిపి ఇన్స్ట్రక్షన్ ఇవ్వడం జరిగిందన్నారు. స్థానిక నాయకులకు నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజలకు ఇబ్బంది కాకుండా చూసుకోవాలని ఎప్పటికప్పుడు ఎమ్మెల్యే చెప్పడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో వాటర్ సమస్య రావద్దని 10 ఏళ్ల కిందనే ఎంతో ఫైట్ చేసి నీళ్లు తీసుకువచ్చిన ఘనత ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కే దక్కిందన్నారు. ఇక్కడున్న ప్రజలకు అందరికీ తెలుసు స్థానిక నాయకులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎక్కడ ఇబ్బంది ఉన్న సరిదిద్దుకుంటూ ప్రజాసేవ చేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ నాయకుల పబ్లిక్ సిటీ గురించి ప్రజలను తప్పుదోవ పట్టించేలా వ్యవహరించొద్దని హెచ్చరించారు.



ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ రామ్ దాస్ ముదిరాజ్, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ మహేందర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ సాగర్ గౌడ్, సురేష్ గౌడ్, మాజీ యూత్ అధ్యక్షులు మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర సమాజం కోసం అహర్నిశలు కృషి చేస్తా: గుంజ రేణుక నారాయణ

- వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ గుంజ రేణుక నారాయణకు ఘన సత్కారం
- సంఘ అభివృద్ధికి అందరం ఐక్యంగా పనిచేయాలి : వల్లెపు శివకుమార్

**కుత్బుల్లాపూర్ మే 16:** తెలంగాణ వడ్డెర కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన గుంజ రేణుక నారాయణను జాతీయ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సత్కరించారు. జాతీయ వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు పీట్ల శ్రీధర్ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు వల్లెపు శివకుమార్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు బోదాస్ రవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు, మహిళా ప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పూల బొకేలు, శాలువాలతో గుంజ రేణుక నారాయణను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన గుంజ రేణుక నారాయణ మాట్లాడుతూ వడ్డెర సంఘం అభివృద్ధి కోసం తన వంతు కృషి నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. వడ్డెర యువతకు ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, విద్యా ప్రోత్సాహక కార్యక్రమాలు అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని చెప్పారు. మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కార్పొరేషన్ ద్వారా ఆర్థిక సహాయం, రుణాలు, సబ్సిడీలు అందేలా కృషి చేస్తానన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా వెనుకబడిన వడ్డెర కుటుంబాలను గుర్తించి వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. వడ్డెర సమాజం ఆర్థికంగా, సామాజికంగా బలపడే విధంగా కార్పొరేషన్ ద్వారా అన్ని విధాలుగా సహకరిస్తానని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వల్లెపు శివకుమార్ మాట్లాడుతూ వడ్డెర సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. సమాజ అభివృద్ధి కోసం కేవలం పదవులు సరిపోవని, సేవాభావంతో పని చేసినప్పుడే వడ్డెర జాతికి నిజమైన గౌరవం దక్కుతుందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వడ్డెర కుటుంబాలు ఎదుర్కొంటున్న విద్య, ఉపాధి, ఆర్థిక సమస్యలను పరిష్కరించేందుకు సంఘం నిరంతరం పోరాటం చేస్తోందన్నారు.

అత్తాపూర్‌లో ఉన్న జాతీయ వడ్డెర సంఘం కార్యాలయాన్ని మరింత అభివృద్ధి చేసి, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వడ్డెర ప్రజలకు సేవలు అందించే కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరారు. యువత సంఘ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొని సమాజ భవిష్యత్తు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి వడ్డెర కుటుంబానికి చేరేలా సంఘ నాయకులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు.




వడ్డెర సమాజం రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో మరింత ముందుకు రావాలంటే ఐక్యత ఎంతో అవసరమని, సంఘం కోసం పనిచేసే ప్రతి నాయకుడికి సంఘం అండగా ఉంటుందని అన్నారు. భవిష్యత్తులో వడ్డెర సంఘానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చే విధంగా రాష్ట్ర స్థాయిలో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి ఏడుకొండలు, జాతీయ గౌరవ అధ్యక్షుడు లోకనాథం, జాతీయ వడ్డెర సంఘం యువజన నాయకులు వేముల భరత్, మల్లేకృష్ణ, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వేముల భవాని, శివమ్మ, నారాయణ, సోమన్న, రాష్ట్ర కార్యదర్శి జెరుపటి రాజు, కృష్ణ, బొంత శ్రీను, పల్లపు నర్సింగ్ రావు, గుంజ రమేష్ యువజన నాయకులు, కార్యకర్తలు, వడ్డెర సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ సెంట్రింగ్ కార్మికుల సమ్మె

పనులను నిలిపివేసిన సెంట్రింగ్ కార్మికులు

సెంట్రింగ్ రేట్లు పెంచాలని ఇబ్రహీంపట్నం చౌరస్తాలో నిరసన




**ఇబ్రహీంపట్నం మే 16 ప్రజాజ్యోతి:** సిఐటియు ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో సెంట్రింగ్ రేట్లు పెంచాలని, కార్మికులు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది, ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చింతపట్ల ఎల్లేశ మాట్లాడుతూ... హైదరాబాదులో ఉన్న కొన్ని సెంట్రింగ్ అసోసియేషన్స్ రాష్ట్ర వ్యాప్తంగా బందుకు పిలుపునివ్వడం జరిగింది. అందుకు వారికి మద్దతుగా, ఇబ్రహీంపట్నం భవన నిర్మాణ కార్మికులు, సెంట్రింగ్ యూనియన్ సభ్యులు, సిఐటియు ఆధ్వర్యంలో సెంట్రింగ్ రేట్లు పెంచాలని నిరసన తెలుపుతూ పనులు బందు పెట్టడం జరిగిందని అన్నారు. నిత్యవసర ధరలు కిరాణా, పెట్రోల్, వంట గ్యాస్ అనేక వస్తువుల ధరలు ఎక్కువ పెరిగిపోయాయి, సెంట్రింగ్ కాంట్రాక్టు కార్మికులకు మాత్రమే ధరలు తక్కువగా ఉన్నాయి. సెంట్రింగ్ మెటీరియల్స్ కూడా విపరీతంగా రేట్లు పెరిగిపోయాయి, కాబట్టి జాక్ సెంట్రింగ్ రేట్లు పెంచాలని, జీరో నుండి పది ఫీట్ల స్లాబ్ ఎత్తు వరకు 51 రూపాయలు ఇవ్వాలని, సెంట్రింగ్ కార్మికులకు ప్రభుత్వము 30 రోజులు ట్రైనింగ్ ఇచ్చి ఐదు లక్షల రూపాయలు సెంట్రింగ్ మెటీరియల్స్ కోసం బ్యాంకు ద్వారా రుణ సబ్సిడీలు ఇవ్వాలని, కార్మికుడు ప్రమాదవశాత్తు చనిపోతే 20 లక్షల రూపాయలు బీమా సౌకర్యం ఇవ్వాలి, ఈఎస్ఐ ఐదు లక్షల రూపాయలు సౌకర్యం కల్పించాలని, డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యెలమోని స్వప్న, మండల కన్వీనర్ జగన్, సెంట్రింగ్ యూనియన్ అధ్యక్షులు రామావత్ మహేష్, కార్యదర్శి కొంగర జంగయ్య, కోశాధికారి చిట్టి రాములు, ఉపాధ్యక్షులు చింత పట్ల మహేందర్, ఏ సత్యం, సహాయ కార్యదర్శి మంత్రి యాదయ్య, చింతపట్ల కుమార్, డి లింగం, యు రాములు, జరిగే భాష, చిట్టి బాల్రాజ్, మేడిపల్లి సుధాకర్, జనగే నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర కో-ఆపరేటివ్ చైర్మన్ గుంజే రేణుకను కలుసుకున్న ఎత్తారి భీమ్ రాజ్



**అబ్దుల్లాపూర్ మెట్టు మే16(ప్రజాజ్యోతి)** వడ్డెర కో ఆపరేటివ్ చైర్మన్ గా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా నియమించిన గుంజే రేణుకను శనివారం అత్తాపూర్ లోని వడ్డెర సంఘం కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్న తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎత్తారి భీమ్ రాజ్, ఈ సందర్భంగా ఆయన తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షులు శ్రీధర్ తో కలసి ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎత్తారి భీమ్ రాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గుంజే రేణుక వడ్డెర జాతికి అందిస్తున్న విశిష్టమైన సేవలను గుర్తించి వడ్డెర కో-ఆపరేటివ్ చైర్మన్ గా నియమించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. వడ్డెర కో-ఆపరేటివ్ చైర్మన్ గుంజే రేణుక వడ్డెర సంక్షేమం కోసం కృషి చేస్తూ వారి అభివృద్ధికి పాటుపడతారని ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

# ప్రజలకు నీళ్లు ఇవ్వడంలో ఎమ్మెల్యే పూర్తిగా విఫలం

- ప్రజలు నీళ్లు లేక ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోరా
- సమస్యలు పరిష్కారం కావాలంటే మళ్లీ కేసీఆర్ రావాలి
- బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి కార్తిక్ రెడ్డి
- నార్సింగిలో మహిళలతో కలిసి వాక్ ఫర్ వాటర్ పాదయాత్రలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి





**రాజేంద్రనగర్, మే 16 (ప్రజా జ్యోతి)** ప్రజలకు నీళ్లు ఇవ్వడంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పూర్తిగా విఫలం చెందారని బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి అన్నారు.. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో నెలకొన్న తీవ్ర మంచినీటి సమస్యపై బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కార్తిక్ రెడ్డి వాక్ ఫర్ వాటర్ పేరిట చేపట్టి రెండవ రోజు నార్సింగి చౌరస్తా నుండి వాటర్ వర్క్స్ ఆఫీస్ వరకు మహిళలతో కలిసి పాదయాత్ర నిర్వహించారు.
ఈ సందర్భంగా స్థానిక కాలనీవాసులు కార్తీక్ రెడ్డిని కలిసి, తాము ఎదుర్కొంటున్న నీటి ఇబ్బందులను వివరిస్తూ వినతి పత్రాలను అందజేశారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ, మంచినీటి సరఫరాపై స్థానిక ఎమ్మెల్యేకు కనీస అవగాహన లేకపోవడం వల్లే ప్రజలకు ఈ కష్టాలు వచ్చాయన్నారు. నియోజకవర్గంలో సరిపడా నీటిని అందిస్తున్నామని అధికారులు చెప్పడం వివేకశూన్యమని మండిపడ్డారు. పాదయాత్ర పొడవునా కనిపిస్తున్న వాటర్ ట్యాంకర్లే ఇక్కడి నీటి ఎద్దడికి ప్రత్యక్ష నిదర్శనమన్నారు. మేము మంచినీటి సమస్యపై పోరాటం ప్రారంభిస్తున్నామని తెలిసి ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ఆఘమేఘాలపై అధికారులతో చర్చలు జరిపారు. ఇప్పటివరకు ఆయనకు ప్రజల సమస్యలు గుర్తుకు రాలేదా? రెండు, మూడు రోజులకు ఒకసారి నీటి సరఫరా చేస్తుంటే అధికారులు ఎవరి కోసం పని చేస్తున్నట్లు అని కార్తీక్ రెడ్డి ప్రశ్నించారు. అధికారులు పాత బకాయిలు కట్టాలంటూ స్థానిక ప్రజలను ఇబ్బంది పెడుతున్నారే తప్ప, నీళ్లు మాత్రం ఇవ్వడం లేదని ఆరోపించారు. సమస్యలు పోవాలంటే కేసీఆర్ మళ్ళీ రావాలి అన్నారు. రాష్ట్రంలో ప్రజలు సమస్యల నుంచి గట్టెక్కాలంటే కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని కార్తీక్ రెడ్డి స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో నార్సింగి సర్కిల్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, రాజేందర్, నాయకులు గణేష్ రెడ్డి, గణేష్ ముదిరాజ్, ఆనంద్, ఫారుక్, నరసింహ, చిరంజీవి, మల్లేష్, శ్రీకాంత్ రెడ్డి, రవి యాదవ్, ప్రవీణ్, శ్రీనివాస్, వెంకటేష్, క్రాంతి, వినోద్, మైపాల్, నరసింహ రాజు, సంతోష్, ఆంజనేయులు, జంగయ్య తదితరాలు పాల్గొన్నారు.

## సురక్ష మీ భద్రతే మా ప్రాధాన్యత





**ఉప్పల్, మే 16, ప్రజా జ్యోతి :** మల్కాజ్గిరి పోలీస్ కమిషనరేట్ ఆదేశాల మేరకు ఉప్పల్ పోలీసులు స్థానిక శాంతినగర్ లో గల ట్రై కాలర్ అపార్ట్మెంట్ వాసులకు మీ సురక్ష మీ భద్రతే మా ప్రాధాన్యత కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో కాలనీ వాసులతో సమావేశం ఏర్పాటు మీ నివాసాలను కిరాయిదారులకు ఇచ్చేటప్పుడు, ఇండ్లలో వర్కర్స్ లో నియమించుకునేటప్పుడు సెక్యూరిటీ స్టాప్ లో ఏర్పరచుకునేటప్పుడు సీనియర్ సిటిజన్స్ నివాసముండే ప్రాంతాలలో భద్రత పాటించాలని వారి యొక్క డీటెయిల్స్ అన్ని తీసుకోవాలని క్యూఆర్ కోడ్ ద్వారా వారి వివరాలను సేకరించాలని అన్నారు ఈ కార్యక్రమంలో డిఐ రవికుమార్ మాధవ రెడ్డి అడ్మిన్ పోలీసు సిబ్బంది అపార్ట్మెంట్ వాసులు పాల్గొన్నారు

## ఒంటరి మహిళలే టార్గెట్.. అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్



- యూపీలో ఇద్దరు నిందితుల పట్టివేత.. మరోకరు పరారీ

**చేవెళ్ల మే 16(ప్రజా జ్యోతి):** ఒంటరి మహిళలను లక్ష్యంగా చేసుకుని బంగారు ఆభరణాలు దోచుకుంటున్న అంతర్రాష్ట్ర దోపిడీ ముఠాను షాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఇద్దరు నిందితులను యూపీకి వెళ్లి అదుపులోకి తీసుకున్నారు. మరో నిందితుడు పరారీలో ఉన్నాడు. శనివారం చేవెళ్ల ఏసీబీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఏసిపి కిషన్ గౌడ్, షాబాద్ సీఐ కాంత రెడ్డి, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తరప్రదేశ్‌కు చెందిన సచిన్, హరిరాజ్ సింగ్(27), నాగేంద్ర సింగ్(39) మహేశ్వరం మండలం అమీర్‌పేట్ గ్రామంలో అద్దెకు ఉంటూ కూలీ పనులు చేస్తున్నారు. ఈజీ మనీ కోసం ఒంటరిగా వెళ్తున్న మహిళలను టార్గెట్‌గా చేసుకుని దోపిడీలకు పాల్పడుతున్నారు. నందిగామ మండలం బొగ్గునిగూడ గ్రామానికి చెందిన రెడ్డిమోని భారతమ్మ(55) ఈ నెల 7న శంషాబాద్ వెళ్లి తిరిగి మధ్యాహ్నం మద్దూర్‌గేట్ వద్ద బస్సు దిగింది. అక్కడి నుంచి గ్రామానికి నడుచుకుంటూ వెళ్తుండగా బైక్‌పై వచ్చిన ముగ్గురు నిందితులు ఆమెను అడ్డగించారు. వారిలో ఇద్దరు ఆమె మెడలో ఉన్న 3.5 తులాల పుస్తెలతాడు, నాలుగు మాసాల గొలుసును లాక్కొని పరారయ్యారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన షాబాద్ పోలీసులు సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. నిందితులు ఉత్తరప్రదేశ్‌లో ఉన్నట్లు గుర్తించిన పోలీసులు ప్రత్యేక బృందంతో అక్కడికి వెళ్లి హరిరాజ్ సింగ్, నాగేంద్ర సింగ్‌లను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.10 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడు సచిన్ పరారీలో ఉన్నాడని, అతడి కోసం గాలింపు కొనసాగుతోందని ఏసీపి తెలిపారు. నిందితులపై శంషాబాద్, మహేశ్వరం, షాద్‌నగర్, షాబాద్ పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు కేసులు నమోదై ఉన్నట్లు వెల్లడించారు.

## మచ్చ బొల్లారంలో జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవ కార్యక్రమం

- నిల్వ ఉన్న మంచినీటిలోనే దోమలు పెరుగుతాయని హెచ్చరించిన అల్వాల్ డిప్యూటీ కమిషనర్




**అల్వాల్, మే 16: (ప్రజా జ్యోతి):** జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా అల్వాల్ సర్కిల్ పరిధిలోని మచ్చ బొల్లారం ప్రాంతంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అల్వాల్ డిప్యూటీ కమిషనర్ భోగేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై ప్రజలకు డెంగ్యూ నివారణపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అల్వాల్ డిప్యూటీ కమిషనర్ భోగేశ్వర్లు మాట్లాడుతూ... "డెంగ్యూ వ్యాధికి కారణమయ్యే ఏడిస్ దోమలు ఎక్కువగా నిల్వ ఉన్న మంచినీటిలోనే పెరుగుతాయి. ఇంటి పరిసరాల్లో కుండీలు, ట్యాంకులు, టైర్లు, కూలర్లు వంటి వాటిలో నీరు నిల్వ ఉండకుండా ప్రజలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి" అని సూచించారు. డెంగ్యూ నివారణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, ప్రతి శుక్రవారం 'డ్రై డే' పాటిస్తూ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులు, ఆరోగ్య సిబ్బంది కాలనీల్లో యాంటీ లార్వా మందులు పిచికారీ చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం అధికారులు, కార్మికులతో కలిసి శుభ్రత కార్యక్రమంలో పాల్గొని పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## 'ఎస్ఐఆర్ పై' అఖిలపక్ష నాయకులతో సమావేశం



**తలకొండపల్లి,మే16 (ప్రజాజ్యోతి):** తెలంగాణలో జూన్ 25 నుంచి 'ఎస్ఐఆర్' ప్రక్రియ మొదలవుతుంది కాబట్టి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తలకొండపల్లి తహసిల్దార్ కే.రమేష్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం అఖిలపక్ష నాయకులతో తహసిల్దార్ కార్యాలయంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ..అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం మరియు ఓటర్ల జాబితాలోని తప్పులను సరిదిద్దడం,ఓటరు నమోదు,మార్పులు,చేర్పులకు సంబంధించి 'ఎస్ఐఆర్' ప్రక్రియ జరుగుతుందని రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలిపారు. ఇంటింటికీ వెళ్లి బీఎల్‌వోలు ప్రత్యేక సర్వే చేస్తారని అన్నారు. ప్రతి ఓటరుకూ ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేస్తారని..ప్రతి ఇంటినీ కనీసం మూడు సార్లు బీఎల్‌వో సందర్శిస్తారని చెప్పారు. కొత్త ఓటర్ల వివరాలను ఫారం-6లో ప్రత్యేకంగా నమోదు చేస్తారన్నారు దీనికి రాజకీయ నాయకులందరూ సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డి.టి సంతోష్,ఆర్ఐ శ్రావణ్ కుమార్,తలకొండపల్లి పిఎసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి,బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు తిరుమని రవి గౌడ్,బిఆర్ఎస్ పార్టీ తలకొండపల్లి మండల అధ్యక్షులు కుమ్మరి శంకర్ వివిధ పార్టీల నాయకులు తదితరులు ఉన్నారు.

## ఫార్మా రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది

**యాచారం, మే 16 (ప్రజాజ్యోతి):**
రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఫార్మా బాధిత రైతులెవరు ఆందోళన చెందవద్దని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి అన్నారు. శనివారం కోదండరాంను, కోదండ రెడ్డిని రైతు కమిషన్ కార్యాలయంలో ఫార్మా బాధిత రైతులంతా కలసి వారి ఆవేదనను సమస్యలను వారితో వెలుబుచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఫార్మసిటీ రద్దని సీఎం రేవంత్ రెడ్డి చెప్పడంతో రైతులంతా పాలాభిషేకం చేశారని చెప్పారు. బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా భూములు ఇవ్వొద్దని రైతులు, ప్రతిపక్ష కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు అంతా కలిసి కోర్టుకెళ్లారని వారి దృష్టికి తీసుకొచ్చారు. గతంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని గుర్తు చేశారు. రైతుబంధు రాకపోవడం, రుణమాఫీ కాకపోవడం, క్రాప్ లోన్లు రాకపోవడం, ఆన్లైన్లో పేరు రాకపోవడం వల్ల పండించిన గింజలు కొనుక్కోకపోవడం లాంటి దుర్భరమైన పరిస్థితులను రైతులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. రైతులకు రైతు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని తరచూ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తో పాటు తమరిని కూడా కలుస్తూనే ఉన్నామని విన్నవించారు. తుమ్మలూరు, బ్యాగరి కంచె వద్ద రైతులకు ఎంత పరిహారం ఇస్తున్నారో అదే తరహాలో నాలుగు గ్రామాల రైతులకు వర్తించే విధంగా అమలు చేయాలని కోరారు. భూములు ఇవ్వని రైతులకు భూములను సేద్యం చేసుకునేలా భూములను కేటాయించి రైతులను అనుమతించాలని కోరారు. కాంగ్రెస్ సర్కార్ రైతులకు న్యాయం చేయకపోతే ముందు వచ్చే ఏ ప్రభుత్వాలైన రైతులకు న్యాయం చేయమని స్పష్టంగా రైతులు చెప్పారు. ఉద్యమాలు రైతులకు కొత్తవేమీ కాదని సమస్యను పరిష్కరించుకుంటే గత ప్రభుత్వంపై ఎలా ఉద్యమం చేశామో కాంగ్రెస్ ప్రభుత్వంపై అదే తరహాలో ఉద్యమం చేయడానికి సిద్ధమవుతామన్నారు. రైతుల సమస్యలు విన్న వారు సానుకూలంగా స్పందించారు. రైతుల సమస్యలు పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ముందుంటుందని హామీ ఇచ్చారు.

## మైనంపల్లి హనుమంతరావు ఆదేశాలతో కౌకూర్‌లో విద్యుత్ భద్రతా తనిఖీలు



**అల్వాల్, మే 16: (ప్రజా జ్యోతి):** సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే గౌరవనీయులు మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు వరుసగా మూడో రోజు కూడా మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సామాజిక కార్యకర్త తుడిమెళ్ల మల్లికార్జున తన బృందంతో కలిసి కౌకూర్ మరియు పరిసర ప్రాంతాల్లో విద్యుత్ భద్రతా తనిఖీలు నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ లైన్ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్ పాల్గొని పలు కాలనీలలో పరిస్థితులను పరిశీలించారు. ముఖ్యంగా తుప్పు పట్టిన పాత విద్యుత్ స్తంభాలు, ప్రమాదకరంగా వేలాడుతున్న ఎల్.టి వైర్లు, ప్రజలకు ముప్పుగా మారుతున్న విద్యుత్ సమస్యలను పరిశీలించారు.
హరిజన్ బస్తీ, మహదేవ్‌పూర్ శివాలయం గ్రౌండ్ ప్రాంతం, రెడ్డి బస్తీ, ఇందిరా కాలనీ, హనుమాన్ టెంపుల్ మెయిన్ రోడ్‌తో పాటు సమీప కాలనీలలో ఈ తనిఖీలు చేపట్టారు.
రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాల మార్పిడి, అసురక్షిత వైర్ల తొలగింపు కోసం ఇప్పటికే విద్యుత్ శాఖ మరియు ఎంఎంసీ అధికారులకు వినతిపత్రాలు అందజేసినట్లు తెలిపారు. దీనిపై స్పందించిన అధికారులు ప్రస్తుతం క్షేత్రస్థాయిలో తనిఖీలు ప్రారంభించి తక్షణ చర్యలకు సిద్ధమవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తుడిమెళ్ల మల్లికార్జున మాట్లాడుతూ, కౌకూర్ మరియు పరిసర ప్రాంతాలను విద్యుత్ ప్రమాదాల నుంచి రక్షించడం ప్రధాన లక్ష్యమని, ప్రజల భద్రత కోసం ఇలాంటి తనిఖీలను సమీప బస్తీలు మరియు ఇతర ప్రాంతాలకు కూడా విస్తరించనున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో శివరాజ్, కిరణ్, రాజ్‌కుమార్, ముఖేష్‌తో పాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# చేవెళ్ల ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటా





**చేవెళ్ల, మే 16 (ప్రజా జ్యోతి):**
"ప్రజల ఆశీర్వాదాలే నాకు బలం.. చేవెళ్ల ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటా" అంటూ స్థానిక ఎమ్మెల్యే శ్రీ కాలే యాదయ్య చేసిన వ్యాఖ్యలు జన్మదిన వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చేవెళ్ల కేజీఆర్ గార్డెన్‌లో ఆయన జన్మదిన వేడుకలు అభిమానుల సందడి, సేవా కార్యక్రమాల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఉదయం నుంచే కేజీఆర్ గార్డెన్ వద్ద కార్యకర్తలు, అభిమానులు, యువకులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పూలమాలలు, కేక్ కటింగ్, నినాదాలతో ప్రాంగణం సందడిగా మారింది. రాజకీయ వేడుకలా కాకుండా ప్రజాసేవకు ప్రాధాన్యం ఇస్తూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం ప్రత్యేకతగా నిలిచింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో దాదాపు 100 మంది యువకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. "రక్తదానం మహాదానం" అనే సందేశాన్ని యువత ఆచరణలో చూపించిందని పలువురు అభినందించారు. అనంతరం చేవెళ్ల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రత్యేక పూజల్లో పాల్గొని నియోజకవర్గ ప్రజల సుఖసంతోషాల కోసం ప్రార్థనలు చేశారు. చేవెళ్ల మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఉచిత హెల్త్ క్యాంపును ఎమ్మెల్యే ప్రారంభించారు. వైద్యులు ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అలాగే మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా చేవెళ్ల నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన పదవ తరగతి విద్యార్థుల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన ప్రతిభావంతులను ఘనంగా సన్మానించారు. వారికి నగదు పారితోషకాలు, అభినందన పత్రాలు అందజేసి ప్రోత్సహించారు. అదే విధంగా ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా చేవెళ్ల ప్రధాన చౌరస్తాలు, రహదారుల వెంట నాయకులు, అభిమానులు భారీ కటౌట్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. పట్టణమంతా ఎమ్మెల్యే కాలే యాదయ్య జన్మదిన శుభాకాంక్షల ఫ్లెక్సీలతో కళకళలాడింది. యువకులు బాణాసంచా కాల్చుతూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ... "విద్యే యువత భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా ఉన్నత శిఖరాలు అధిరోహించాలి. ప్రజాసేవతో పాటు విద్య, యువత అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తాను" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎనుగంటి మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, పిఏసిఎస్ చైర్మన్లు, మున్సిపల్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, వివిధ శాఖల అధికారులు మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, యువత మరియు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొని ఎమ్మెల్యేకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com